| Article Date | Headline / Summary | Publication |
| --- | --- | --- |
| 4 Aug 2024 | Monsoon Personal Accident Cover | Andhra Prabha |

# వర్షాకాల పర్సనల్ యాక్సిడెంట్ కవర్



**ముంబై:** వర్షాకాలంలో వాహన ప్రమాదాలు ఎక్కువ జరిగే అవకాశం ఉంటుంది. వర్షాలకు జారే రోడ్లు, సరిగా కనిపించకపోవడం మూలంగా ఈ ప్రమాదాలు జరుగుతుంటాయి. అందువల్ల వాహ నదారులు భద్రతను మెరుగుపరుచుకోవడం తప్పని సరి. ఇలాంటి వాటిలో ఒకటి పర్సనల్ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ కవర్ ఒకటని బజాజ్ అలియంజ్ జనరల్ ఇన్సూరెన్స్ హెల్త్ అండ్ ట్రావెల్ అడ్మినిస్ట్రేషన్ టీమ్ హెడ్ భాస్కర్ నేరుర్కర్ తెలిపారు.

పర్సనల్ యాక్సిడెంట్ కవర్ అనేది ప్రమాదం కారణంగా గాయం, వైకల్యం లేదా మరణం సందర్భంలో ఆర్థిక సహాయాన్ని అందించే ఒక రకమైన ఇన్సూరెన్స్. వర్షాకాలంలో ప్రమాదాలు జరిగే అవకాశాలు చాలా ఎక్కు వగా ఉంటాయి. ఒక ప్రమాదం కార ణం గా ఏర్ప డే ఆర్థిక పర్యవసానాల భారం కుటుంబంపై పడకుండా ఇన్సూరెన్స్ సహాయ పడుతుంది.



## ఆర్థిక పరిహారం..

పర్సనల్ యాక్సిడెంట్ కవర్ అనేది యాక్సిడెంట్ సంబంధిత అనేక సందర్భాల్లో పరిహారం అందిస్తుంది. ప్రమాద కారణంగా పాలసీదారు మరణించిన దురదృష్టకర పరిస్థితిలో నామినీకి పెద్ద మొత్తంలో ఆర్థిక పరిహారం అంది స్తుంది. శాశ్వత పూర్తి వైక ల్యం కలిగితే ఆర్థిక మద్దతు అందిస్తుంది. దీని వల్ల స్థిర ఆదాయం లేకున్నా జీవనం సాగించడానికి తోడ్పడుతుంది. ప్రమాదంలో శాశ్వత పాక్షిక వైకల్యం ఏర్ప డిన సందర్భంలోనూ వైకల్యం పరిధి ఆధారంగా దామాషా ప్రతిపదికన చెల్లింపులు చేస్తారు. తాత్కాలిక పూర్తి వైకల్యం మూలంగా పాలసీతారు తాత్కాలికంగా పని చేయలేకపోతే వారానికోసారి పరిహారం అందిం చడం ద్వారా కోల్పోయిన జీతాన్ని కవర్ చేస్తుంది.

## వైద్య ఖర్చుల కవరేజ్...

### ప్రమాదం కారణంగా హాస్పటలైజేషన్, సర్జరీ,

స్వస్థత సహా భారీ వైఖ్య ఖర్చులు అవుతాయి. పర్స నల్ యాక్సిడెంట్ కవర్‌లో సాధారణంగా ఈ వైఖ్య ఖర్చులకు కవరేజ్ ఉంటుంది. దీని వల్ల ఆర్థిక ఒత్తిడి లేకుండా అవసరమైన చికిత్సను అందుకోగ లుగుతారు. కొన్ని పర్సనల్ యాక్సిడెంట్ పాలసీలు అదనపు పీచర్లతో లభిస్తాయి. వీటిలో అంబులెన్స్ ఛార్జీలు ముఖ్యమైనవి. అత్యవసర సమయంలో ఆసుపత్రికి రవాణా ఖర్చులు ఇది కవర్ చేస్తుంది. ప్రమాదం కారణంగా పాలసీదారు మరణిస్తే, లేదా వైకల్యానికి గురైతే పాసీదారు పిల్లల విద్య కోసం ఆర్థిక సాయం అందిస్తుంది. మరణం సంభవిస్తే అంత్య క్రియల ఖర్చు లను కవర్ చేస్తుందని భాస్కర్ నేరుర్కర్ వివరించారు.

## రోడ్డు ప్రమాదాలు..

వర్షాకాలంలో జారే రోడ్డు, సరిగా కనిపించకోవపడం, నీరు నిలిచి ఉండడం, గుంతలు వంటి సమస్యల మూలంగా ప్రమాదాలు జరుగుతుం టాయి. రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ ప్రకారం భారత్‌లో వర్షాకాలంలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల సంఖ్య పెరుగు తోంది. ప్రమాదాల మూలంగా జరిగే దురదృ ష్టకర సంఘటనలు జరిగితే తగిన ఆర్థిక రక్షణ అందిస్తుంది. రోజూ ప్రయాణాలు చేసేవారు కారు, బైక్, పబ్లిక్ ట్రాన్స్‌పోర్టు ద్వారా ప్రయాణిస్తుంటారు. ఏమైనా ప్రమాదాలు జరిగితే పర్సనల్ యాక్సిడెంట్ కవర్ ముఖ్యమైన భద్రతగా ఉంటుంది. మీకు మీ ప్రియమైన వారి కోసం పర్సనల్ యాక్సిడెంట్ కవర్‌ను తీసుకుని వర్షాకాలంలో సురక్షితంగా ఉండాలని ఆకాంక్షించారు.